క్లుప్తంగా

ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న మహమూద్

యాలాల: రంజాన్ మాసంలో ఓ ముస్లిం వ్యక్తి హనుమాన్ ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. మండల పరిధి అగ్గనూరు గ్రామానికి చెందిన మొల్ల మహమూద్ ఆటో డ్రైవర్.. శనివారం దేవస్థానం ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహమూద్‌ను అభినందించారు. కులమతాలకు అతీతంగా కార్యక్రమం చేపట్టడం సంతోషించ దగిన విషయమని, దాతను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

టెంకాయల విక్రయ వేలం

యాలాల: శ్రీరామ నవమి సందర్భంగా మండల పరిధి జుంటుపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయంలో టెంకాయలు, లడ్డూ, ప్రసాద, పులిహోర విక్రయానికి శనివారం ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో టెంకాయల విక్రయ హక్కులను వారికల్ గోపాల్ రూ.లక్ష 83 వేల 500లకు దక్కించుకోగా, లడ్డూ, ప్రసాదం, పులిహోర విక్రయ హక్కులను శ్రీరామ్ వీరేశం రూ.లక్ష 85వేల 500లకు కై వసం చేసుకున్నారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ సలహాదారు శేఖర్‌గౌడ్, ఈఓ బాల్‌రాజ్, ఆలయ చైర్మన్ హన్మంత్‌రావు, ఆలయ పూజారి వదిరాజ్ జోషి, మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, లక్ష్మప్ప, గ్రామస్తులు నర్సిరెడ్డి, నాగిరెడ్డి, ఉద్దెర మల్లప్ప తదితరులు ఉన్నారు.

నేడు రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

తాండూరు: రంజాన్ మాసంను పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని క్లాసిక్‌గార్డెన్‌లో ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నారు. ఈ విందుకు ఎమ్మెల్యే సబితారెడ్డి, బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌లు హాజరవుతారని పేర్కొన్నారు.

కళాకారుల కోసమే 'సింగిడి'



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

పరిగి: విద్యార్థి కళాకారులను ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్రీయ కళామంచ్ సింగిడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాయిగణేశ్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలో 'కళామంచ్' వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ నెల 20, 21 తేదీల్లో ఉస్మానియ యూనివర్సిటీ వేదికగా కార్యక్రమం జరగనుందని చెప్పారు. విద్యార్థి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

'ఆ సంఘంతో మాకు సంబంధం లేదు'

వీరశైవ సమాజ సభ్యులు



వీరశైవ సమాజ కార్యవర్గ సభ్యులు

తాండూరు టౌన్: వీరశైవ లింగాయత్, లింగబలిజ సంఘం పేరుతో ఏర్పడిన సంఘానికి వీరశైవ సమాజంతో ఎలాంటి సంబంధం లేదని తాండూరు వీరశైవ సమాజ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.బస్వరాజ్, ఎల్.రవికుమార్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరశైవ సమాజం.. ఏటా ఎన్నిక విధానంలో కార్యవర్గాన్ని ఎన్నుకుంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వీరశైవ సభ్యులను తప్పుదోవ పట్టించేందుకు శుక్రవారం కొత్తగా ఓ సంఘం ఏర్పడిందని, ఆ సంఘంతో సమాజానికి ఎలాంటి సంబంధం లేదన్నారు.

ఉన్నత విద్యతోనే అభివృద్ధి సాధ్యం

షాద్‌నగర్‌రూరల్: ఏదైనా సాధించాలనే కృషి, పట్టుదల ఉంటే విజయం మీ వెంటే ఉంటుందని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండల పరిధి కమ్మదనం ప్రాథమికోన్నత పాఠశాలలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సత్యనారాయణ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు తదితర స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో అభ్యసించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఉన్నత విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, అదే సమాజంలో గుర్తింపునిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు మల్లేశ్, శివ, చిన్నా, హెచ్‌ఎం నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిఘా నీడలో పల్లెలు

- గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు
- అవగాహన కల్పిస్తున్న పోలీసులు
- ముందుకు వస్తున్న గ్రామస్తులు



దౌల్తాబాద్‌లో విద్యుత్ స్తంభానికి అమర్చిన సీసీ కెమెరాలు

దౌల్తాబాద్: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకం. పట్టణాలతో పాటు పల్లెల్లో సీసీల ఏర్పాటు, వాటి వలన కలిగే ఉపయోగాలను పోలీసులు ప్రజలకు వివరిస్తున్నారు. దీంతో కెమెరాలు ఏర్పాటు చేసేందుకు మేముసైతం అంటూ గ్రామస్తులు ముందుకు వస్తున్నారు. గతంలో గ్రామాల్లో దొంగతనాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్న సందర్భంలో ఎలాంటి ఆధారాలు ఉండేవి కావు. దీంతో నేరగాళ్ల ఆచూకీ లభించేది కాదు. కానీ నేడు సీసీల ఏర్పాటుతో నిందితులు సులువుగా పట్టుబడుతున్నారు. కేసులను ఛేదించి, నేరగాళ్లను కటకటాల వెనక్కి పంపడంతో పాటు, బాధితులకు సత్వర న్యాయం జరుగుతోంది. ఇటీవల మండల కేంద్రంలో ఈదమ్మ అమ్మవారి ఆలయంలో దొంగతనం చేసిన నిందితుడిని సీసీ పుటేజీ ఆధారంగా పోలీసులు దొంగను పట్టుకున్నారు. ఓ దుకాణంలో జరిగిన చోరీ కేసును ఛేదించారు. కాగా.. మండల కేంద్రంతో పాటు గోకఫసల్‌వాద్, దేవర్‌ఫసల్‌వాద్, నీటూరు, సురాయిపల్లి, సుల్తాన్‌పూర్, బాలంపేట గ్రామాల్లో 176 సీసీ కెమెరాలను గ్రామస్తుల సహకారంతో పోలీసులు ఏర్పాటు చేశారు.

అవగాహన కల్పించాం



మండల పరిధి అన్ని గ్రామాల్లో సీసీ కెమె రాల ఏర్పాటుకు ప్రజలకు అవగాహన కల్పించాం. 33 పంచాయతీల్లో 8 గ్రామాల్లో స్థానికుల సహకారంతో కెమెరాలు ఏర్పాటు చేశాం. త్వరలో అన్ని గ్రామాల్లో ఏర్పాటుకు కృషి చేస్తాం.

– శ్రీశైలం యాదవ్, ఎస్‌ఐ, దౌల్తాబాద్

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

- విద్యార్థులను తీర్చిదిద్దడంలో వారే కీలకం
- ఎంపీడీఓ జర్నప్ప



నర్సింహులు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు తదితరులు

పెద్దేముల్: ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంపీడీఓ జర్నప్ప అన్నారు. శనివారం పెద్దేముల్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన హెచ్‌ఎం నర్సింహులు ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడారు. మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన నర్సింహులు.. అనేక వ్యయప్రయాసాలకోర్చి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు. పీఆర్‌టీయూ నేతలు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయుడిగా ఆయన ఎంతో మందికి దారిదీపం చూపారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉద్యోగ విరమణ సహజమని, ఇకపై నర్సింహులు శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులతో పాటు యాలాల, బషీరాబాద్, తాండూరు మండలాల ఉపాధ్యాయ సంఘాల నాయకులు నర్సింహులును సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నవీన్, జీహెచ్‌ఎంలు అక్కమదేవి, నర్సింగ్‌రావు, శంకర్, శ్రీనివాస్, శివకుమార్, పీఆర్‌టీయూ రాష్ట్ర బాధ్యులు ద్యావరి నరేందర్‌రెడ్డి, నవీన్, జిల్లా బాధ్యులు వెంకటరెడ్డి, విజయానంద్, పాఠశాల ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, రవిందర్‌రెడ్డి, రాధ, శ్రీనివాస్, వెంకటలక్ష్మి, నఫీయాసుల్తాన, సంగీత, మాజీ పీఈటీ గౌరిశంకర్, పాఠశాల ఎస్ఎంసీ మాజీ చైర్మన్ సాకలి రాములు పాల్గొన్నారు.



జనజాతరకు తరలిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

తుక్కుగూడకు కదంతొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ కాంగ్రెస్ శనివారం తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. సమావేశం సాయంత్రం ఉండటంతో మధ్యాహ్నం మండుటెండలో కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆర్టీసీ బస్సులు, తదితర వాహనాల్లో వెళ్లారు.

–సాక్షి, నెట్‌వర్క్



యాలాల: మండల కేంద్రం నుంచి..



ధారూరు: సభకు కార్యకర్తలను తరలించేందుకు బస్టాండులో ఉన్న ఆర్టీసీ బస్సులు



దౌల్తాబాద్ నుంచి..



పెద్దేముల్‌లో..



తాండూరు రూరల్: అంతారంలో..



పూడూరులో..

దేశ దిశను మార్చిన బీజేపీ

- కమలం పార్టీతోనే భారత్ సురక్షితం
- హ్యాట్రిక్ విజయం ఖాయం
- బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో పార్టీ శ్రేణులు



పరిగి: ఆవిర్భావ దినోత్సవంలో మారుతికిరణ్ తదితరులు



తాండూరు టౌన్‌లో..

పరిగి: ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని, ఆ పార్టీతోనే దేశం సురక్షితంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు మారుతికిరణ్ అన్నారు. శనివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాషాయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కిరణ్ మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందని తెలిపారు. రెండు పార్లమెంట్ స్థానాల నుంచి నేడు 303 స్థానాలకు ఎదిగి, దేశ దిశను మార్చి ప్రపంచ దేశాలను భారత్ వైపు చూసేలా చేసిన ఘనత బీజేపీకే దక్కిందన్నారు. పార్టీ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికోసం పాటుపడుతూ, నిత్యం ప్రజాసమస్యలపై పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక.. దేశంలో ఎన్నో సంస్కరణలు వచ్చాయని తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

దేశ ప్రయోజనాలే ముఖ్యం

తాండూరు టౌన్: దేశ ప్రయోజనాలే బీజేపీ ఎజెండా అని ఆ పార్టీ నాయకులు అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో కాషాయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడారు. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400లకు పైగా స్థానాలను కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో లలిత, కృష్ణ ముదిరాజ్, జుంటుపల్లి వెంకట్, సుదర్శన్ గౌడ్, లాలూ ప్రసాద్, లక్ష్మీకాంత్ రెడ్డి, తాండ్ర నరేష్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కొండా గెలుపు ఖాయం

దోమ: పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బీజేపీ మండల ప్రధానకార్యదర్శి నర్సింహులు ధీమా వ్యక్తంచేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధి పాలేపల్లిలో టీఫిన్ బైఠక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశ వ్యాప్తంగా అనేక స్థానాల్లో విజయం సాధిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల బూత్ అధ్యక్షులు రఘుపతి, నాయకులు వెంకట్‌రెడ్డి, మహేశ్, శ్రీకాంత్, శివకుమార్, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

డంప్‌యార్డును తొలగించండి

షాబాద్: శ్రీరామ కాలనీకి ఆనుకొని ఉన్న డంప్‌యార్డును తొలగించాలని శనివారం కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అపర్ణకు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామ సమీపంలోని డంప్‌యార్డు ద్వారా చెత్త చెదారం, వ్యర్థ పదార్థాలు, జంతు కళేబరాల ద్వారా దుర్వాసన వస్తుందని వాపోయారు. తద్వారా తాము అనారోగ్యానికి గురవుతున్నామని ఆందోళన వ్యక్తంచేశారు. డంప్‌యార్డులో చెత్తకు నిప్పంటించడంతో పొగతో ఇబ్బంది పడుతున్నామని, అధికారులు స్పందించి కాలనీకి దూరంగా డంప్‌యార్డును తరలించాలని కోరారు. కాలనీవాసులు బుగ్గ రాములు, శ్రీనివాస్, బాల్‌రాజు, పెంటయ్య, రాజు, జంగయ్య, కృష్ణ, విఠలయ్య తదితరులు ఉన్నారు.

క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వండి

రైతు దీక్షలో బీఆర్ఎస్ నాయకులు



దీక్షలో మాట్లాడుతున్న నాయకులు

యాలాల: ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఈ యాసంగి సీజన్ నుంచే మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500లు బోనస్‌గా ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. బోనస్‌తో పాటు, పంట నష్టపోయిన వారికి ఎకరాకు రూ.25వేలు, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబ సభ్యులకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుబంధును సమగ్రంగా అమలు చేయాలని, రూ.2లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, నాయకులు ఇందర్‌చేడ్ రాజు, పట్లోళ్ల నర్సింహులు, శ్రీనివాసచారీ, మాజీ ఎంపీటీసీలు కోకట్ శంకర్, లక్ష్మప్ప, శరణుభూపాల్, సొసైటీ వైస్ చైర్మన్ వడ్డే రాములు, మాజీ సర్పంచ్‌లు ఒంగోనిబాయి శ్రీనివాస్, వెంకటయ్య, కృష్ణయ్యగౌడ్, బిచ్చన్నగౌడ్ తదితరులు ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి కమిటీలే కీలకం

- మౌలిక సదుపాయలపై నివేదిక ఇవ్వాలి
- సెలవులు ముగిసే లోపు సౌకర్యాల ఏర్పాటు
- 'అమ్మ ఆదర్శ' కమిటీ అధ్యక్ష, కార్యదర్శుల సమీక్షలో ఎంపీడీఓలు



తాండూరు రూరల్: మాట్లాడుతున్న ఎంపీడీఓ విశ్వప్రసాద్

తాండూరు రూరల్: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో 'అమ్మ ఆదర్శ' కమిటీలు కీలకమని ఎంపీడీఓ విశ్వప్రసాద్ అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘం అధ్యక్షురాళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. గతంలో ఉన్న పాఠశాల ఎస్ఎంసీ కమిటీలను ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. నూతనంగా పాఠశాల హెచ్‌ఎం కన్వీనర్, ఆయా గ్రామంలోని మహిళా సంఘం అధ్యక్షురాలు చైర్ పర్సన్‌గా వ్యవహరించనున్నారని చెప్పారు. అలాగే ఒక్కో తరగతి నుంచి విద్యార్థుల తల్లులను ముగ్గురిని కమిటీలో తీసుకుంటారని పేర్కొన్నారు. కమిటీలో మొత్తం మహిళలే ఉంటారన్నారు. కమిటీ ఉద్దేశం ప్రభుత్వ పాఠశాల్లో తాగునీటి సౌకర్యం, విద్యుత్ సమస్యలు తదితర సమస్యలను తీరుస్తారని వెల్లడించారు.

జాయింట్ ఖాతా

మండలంలో మొత్తం 45 పాఠశాలు ఉన్నాయని, వేసవి సెలవులు ముగిసేలోపు పాఠశాల్లో అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని ఎంపీడీఓ స్పష్టం చేశారు. పాఠశాల హెచ్‌ఎం, మహిళా అధ్యక్షుల పేరుతో వెంటనే బ్యాంక్‌లో జాయింట్ ఖాతా తెరవాలని సూచించారు. జూన్‌లో పాఠశాలలు పునః ప్రారంభమయ్యే లోపు పాఠశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో అదర్శ కమిటీలే కీలక పాత్ర పోషించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం.ఏ సత్తార్, ఏపీఎం ఆనంద్, హెచ్‌ఎంలు, మహిళా అధ్యక్షులు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు కృషి

దోమ: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలు కృషి చేయాలని ఎంపీడీఓ మహేశ్‌బాబు సూచించారు. మండల కేంద్రం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, కమిటీ చైర్ పర్సన్లకు ప్రత్యేక అధికారి హన్మంతరావు, మండల విద్యాధికారి హరిశ్చందర్‌లు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడారు. కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిందని, ఇందులో మహిళా సంఘాల నాయకురాళ్లు చైర్ పర్సన్‌లుగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్లుగా ఉంటారని తెలిపారు. ఈ కమిటీలు రెండేళ్ల పాటు కొనసాగుతాయన్నారు. వారి ఆధ్వర్యంలో పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఇందులో ఏపీఎం సురేశ్, ఎంపీఓ సోమలింగం, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్, లాల్య, రాములు, శ్రీనివాస్, సీసీలు, ప్రధానోపాధ్యాయులు, అమ్మ కమిటీ చైర్ పర్సన్లు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి బాధ్యత కమిటీలదే..

కుల్కచర్ల: ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నూతనంగా అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసిందని ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కమిటీల చైర్ పర్సన్లు, ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కమిటీకి సహాయంగా ఉంటూ, బడులను బలోపేతం చేయాలని సూచించారు. మండల ప్రత్యేకాధికారులు ఉపేందర్, సరళాదేవి, ఎంఈఓ హబీబ్ అహ్మద్, ఏపీఎం శోభ పాల్గొన్నారు.



దోమ: సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ హరిశ్చందర్



కుల్కచర్ల: చైర్‌పర్సన్లకు సూచనలు చేస్తున్న అధికారులు

రేపటిలోగా బ్యాంకు ఖాతాలు తెరవండి

ప్రత్యేక అధికారి జ్యోతి పద్మ

పెద్దేముల్: అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను త్వరగా తెరవాలని మండల ప్రత్యేక అధికారి జ్యోతి పద్మ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, గ్రామ సంఘం అధ్యక్ష, కార్యదర్శులతో ఆమె మాట్లాడారు. ఈ నెల 8వ తేది వరకు బ్యాంకు ఖాతాల ప్రక్రియ పూర్తిచేయాలని సూచించారు. ఆదర్శ చైర్ పర్సన్‌లుగా మహిళా సమైఖ్య సంఘం గ్రామ అధ్యక్షులు, కన్వీనర్‌లుగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉంటారని జ్యోతి పేర్కొన్నారు. ఎంపీడీఓ జర్నప్ప మాట్లాడుతూ.. ఏ పాఠశాలలో ఏఏ పనులు అవసరం ఉన్నాయి, అందుకు సంబంధించిన వారితో మాట్లాడి, పంచాయతీ రాజ్ ఏఈ సిద్దార్థ ద్వారా ఎస్టిమెట్ వేయించిన తరువాత మండలానికి ఎన్ని నిధులు కావాలన్న దానిపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఆ నిధులను ఆదర్శ పాఠశాలకు సంబంధించిన బ్యాంకు జాయింట్ ఖాతాలో జమ చేయనున్నట్లు వెల్లడించారు. ఎంపీడీఓ లక్ష్మయ్య, పంచాయతీ రాజ్ ఏఈ సిద్దార్థ, ఏపీఎం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంసీ కమిటీల రద్దు

బంట్వారం: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎంపీడీఓ రాములు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. గతంలో పని చేసిన ఎస్ఎంసీ కమిటీలను ప్రభుత్వం రద్దు చేసి, వాటి స్థానంలో డీఆర్‌డీఓ పొదుపు సంఘాలకు సంబంధించిన గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాళ్లను అమ్మ ఆదర్శ పాఠశాలలకు చైర్ పర్సన్లుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఆదర్శ కమిటీల ద్వారానే పాఠశాలలకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందులో అమ్మ ఆదర్శ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, ఎంఈఓ చంద్రప్ప, ఐకేసీ ఏపీఎం దేవయ్య, ఎంపీఓ విజయ్‌కుమార్, కమిటీ చైర్ పర్సన్లు, సభ్యులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు నవభారత నిర్మాతలు



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

షాద్‌నగర్‌రూరల్: ప్రతి విద్యార్థి ఉన్నత విద్యావంతులుగా ఎదిగి, నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రిన్సిపాల్ నాగలింగం సూచించారు. శనివారం మా కన్వెన్షన్ హాల్‌లో శ్రీసత్యసాయి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జూనియర్ విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఘనంగా హనుమాన్ పల్లకీ సేవ

షాద్‌నగర్: పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హనుమాన్ ఆలయంలో శనివారం ఘనంగా పల్లకీ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు ఆటాపాటలు, భజనలతో స్వామివారిని ఊరేగించారు. ఆలయ అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రచారి, కృష్ణ, ప్రమోద్, సునీల్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణానికి చెందిన నాగేశ్, జ్యోతి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ నెల 17న శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దాతలు సహకరించాలని దేవాలయ కమిటీ సభ్యులు కోరారు. కౌన్సిలర్ లతాశ్రీశైలంగౌడ్, ఎంసాని నర్సింలు, వసంతరావు, రఘునందన్‌రెడ్డి, రమేశ్, నర్సింలు, లక్ష్మణ్, కిషన్, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి, కృష్ణాచారి, శంకర్‌గౌడ్, యాదగిరి, రాఘవేందర్, కొత్త సత్తయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.